
# జేఎన్‌టీయూహెచ్‌లో ఘనంగా ఇంజినీర్స్ డే

బాలానగర్: జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ సైన్స్ టెక్నాలజీ హైదరాబాద్, దిగ్గజ ఇంజినీర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని సోమవారం ఇంజినీర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఉన్నతాధికారులు పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూహెచ్ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి హాజరై మాట్లాడారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య నుంచి ప్రేరణ పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూ



మాట్లాడుతున్న టి.కిషన్‌కుమార్‌రెడ్డి తదితరులు

రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్, డాక్టర్ ఎ.రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూలో ఇంజినీర్స్ డే



ఇంజినీర్లతో వీసీ టీకేకే రెడ్డి

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో ఇంజినీర్స్ దినోత్సవం సోమవారం జరిగింది. వీసీ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులర్పించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్‌లో ఆయన చేసిన అద్భుతాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పలువురు ఇంజినీర్లను సత్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రఘురాం తదితరులు పాల్గొన్నారు.